# వేగుచుక్క

VC NEWS

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ జనవరి 23 గురువారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 188

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD






2లో

**అయోధ్యలో వైభవంగా తొలి వార్షికోత్సవం**

# అన్నదాతల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే



హైదరాబాద్:రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగానే రాష్ట్రంలో అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. బుధవారం మంచిరేవులలోని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసంలో భారాస రైతు అధ్యయన కమిటీ తొలి సమావేశం జరిగింది. నేతలు పువ్వాడ అజయ్, నిరంజన్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, జోగు రామన్న, రసమయి బాలకిషన్, యాదవరెడ్డి, అంజయ్య యాదవ్, బాజిరెడ్డి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. పలు అంశాలపై చర్చించిన అనంతరం అక్కడే కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "రైతుబంధు, రుణమాఫీ పేరిట రూ.లక్ష కోట్లను నేరుగా 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేసిన ముఖ్యమంత్రి దేశ చరిత్రలో కేసీఆర్ ఒక్కరే. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల్లో అపారమైన ఆత్మవిశ్వాసం ఉండేది. రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన రాష్ట్రంగా తెలంగాణను కేంద్ర ప్రభుత్వమే పార్లమెంటులో ప్రశంసించేలా

చేసిన ఘనత కేసీఆర్‌దే. కానీ, రైతు డిక్లరేషన్ పేరిట రాహుల్‌గాంధీ నాయకత్వంలో వరంగల్ వేదికగా రైతులకు కాంగ్రెస్ ఎన్నో హామీలను ఇచ్చింది. రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతుభరోసా, మద్దతు ధర, బోనస్

- మిగతా 2వ పేజీలో




## హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్
# కొత్త టెక్ క్యాంపస్

**5 వేల మంది ఐటీ నిపుణులకు ఉద్యోగావకాశాలు**

**స్వాగతించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు**

**దావోస్ పర్యటనలో పలు సంస్థలతో భేటీలు**

**ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ 'హెచ్‌సీఎల్' హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్‌తో చర్చలు జరిపారు.**

హైదరాబాద్: ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ 'హెచ్‌సీఎల్' హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్‌తో చర్చలు జరిపారు. హెచ్‌సీఎల్ కొత్త సెంటర్‌లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ సిద్ధమైంది. దీంతో 5 వేల మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయి. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో పాటు ప్రతిభావంతులైన ఐటీ నిపుణులతో ఇప్పటికే హెచ్‌సీఎల్ గ్లోబల్ నెట్‌వర్క్ సెంటర్‌గా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, కొత్త సెంటర్ మరింత అత్యాధునిక సామర్థ్యాన్ని అందుబాటులోకి తెస్తుందని విజయకుమార్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో హెచ్‌సీఎల్ సేవల విస్తరణను ముఖ్యమంత్రి స్వాగతించారు. వచ్చే నెలలో కొత్త సెంటర్‌ను ప్రారంభించాలని ఆహ్వానించారు. స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు హైదరాబాద్‌లోని టెక్నాలజీ, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీధర్‌బాబు అన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ పరిశ్రమను విస్తరించాలని హెచ్‌సీఎల్ టెక్ ప్రతినిధులను కోరారు. 2007 నుంచే హెచ్‌సీఎల్ హైదరాబాద్ నుంచి ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు సేవలందిస్తోంది. కొత్త కేంద్రంతో హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ మొత్తం ఐదు సెంటర్లకు విస్తరించనుంది.

ప్రపంచ ఆర్థిక వేదిక ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు నికోల్ ష్వాబ్‌తో రేవంత్‌రెడ్డి కరచాలనం

దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చర్చలు

దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం పలు అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపింది. మంత్రి శ్రీధర్‌బాబు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పెట్టుబడుల ప్రచార శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, తదితరులు.. కంట్రోల్ ఎస్, హెసీఎల్, విప్రో,

సన్ పెట్రోకెమికల్స్, జేఎస్‌డబ్ల్యూ, లోంజా గ్రూప్, మిత్రా ఎనర్జీ, టిల్‌మన్ గ్లోబల్ హెూల్డింగ్స్, బ్లాక్‌స్టోన్ తదితర సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక ఒప్పందాలు జరిగాయి.

ప్రపంచ ఆర్థిక వేదిక వ్యవస్థాపకుడు క్లాస్ ష్వాబ్‌తో శ్రీధర్‌బాబు జీసీసీల హబ్‌గా హైదరాబాద్

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు దేశంలోనే హైదరాబాద్ హబ్‌గా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. దావోస్‌లో బుధవారం సీఐఐ, పీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో జరిగిన బ్రేక్‌ఫాస్ట్ ఇంటరాక్షన్‌లో 'డ్రైవింగ్ ఇన్నోవేషన్ అండ్ టాలెంట్: ఇండియాస్ స్ట్రాటజిక్ అడ్వాంటేజెస్ ఇన్ జీసీసీ' అనే అంశంపై ఆయన కీలకోపన్యాసం చేశారు.

# భార్యను చంపి..
## మృతదేహాన్నిముక్కలు చేశాడు





**భార్యతో గొడవపడిన భర్త క్షణికావేశంలో ఆమెను చంపేశాడు. హత్యతో తనకేమి సంబంధం లేనట్లు నిరూపించుకోవడానికి మృతదేహాన్ని ముక్కలుగా నరికేసి కుక్కర్‌లో ఉడికించి.. ఎముకలను రోట్లో వేసి దంచి పొడిగా చేసి సమీపంలోని చెరువులో విసిరేశాడు.**

**ఎముకలను పొడిగా మార్చి చెరువులో వేసిన భర్త**

**రంగారెడ్డి జిల్లాలో ఘోరం**

హైదరాబాద్:భార్యతో గొడవపడిన భర్త క్షణికావేశంలో ఆమెను చంపేశాడు. హత్యతో తనకేమి సంబంధం లేనట్లు నిరూపించుకోవడానికి మృతదేహాన్ని ముక్కలుగా నరికేసి కుక్కర్‌లో ఉడికించి.. ఎముకలను రోట్లో వేసి దంచి పొడిగా చేసి సమీపంలోని చెరువులో విసిరేశాడు. రంగారెడ్డి జిల్లా మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ కిరాతకం చోటుచేసుకుంది. మీర్‌పేట పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసులు

ఇంకా అధికారికంగా వివరాలు వెల్లడించలేదు. ఏపీలోని ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువుకు చెందిన వెంకట మాధవి(35)కి అదే గ్రామానికి చెందిన పుట్ట గురుమూర్తి(39)తో 13 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి కుమార్తె,

మిగతా 2లో



# 'భద్రాద్రి' యువజన కాంగ్రెస్ బాహాబాహీ

హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం ఆ శ్రేణుల్లో చిచ్చురేపింది. రెండు వర్గాలుగా ఏర్పడిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గాంధీభవన్ వద్ద బాహాబాహీకి దిగారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం సాయంత్రం గాంధీభవన్ ఆవరణలోని ఇందిరాభవన్‌లో ఆ విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఆ సమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గాంధీభవన్‌కు వచ్చారు. పార్టీలో కష్టపడినవారికి పదవులు రావడం లేదని నినాదాలు చేస్తూ కొందరు సమావేశంలోకి దూసుకెళ్లారు. భారాస నుంచి కాంగ్రెస్‌లో చేరినవారికి పదవులు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా చీకటి కార్తిక్‌ను నియమించడంపై అభ్యంతరం తెలిపారు. రెండు వర్గాలుగా విడిపోయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పరస్పరం చొక్కాలు పట్టుకొని కొట్టుకున్నారు. కొందరు నాయకులు కల్పించుకొని.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వచ్చిన తర్వాత మాట్లాడుదామని సముదాయించారు. పోలీసులు కల్పించుకొని ఘర్షణ పడుతున్నవారిని సమావేశ మందిరం నుంచి బయటకు పంపించారు. బయటకువచ్చిన తర్వాత ఇరువర్గాలూ మరోసారి బాహాబాహీకి దిగాయి. జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేసిన సుధీర్, మరికొందరిపై పలువురు దాడికి దిగారు.

## పట్టాలపై నెత్తుటి ధార.. మహారాష్ట్రలో
# ఘోర రైలు ప్రమాదం



**12 మంది మృతి..**

**15 మందికి గాయాలు**

**మంటలు చెలరేగాయనే వదంతులు**

**చెయిన్‌లాగి పక్క ట్రాక్‌పైకి**

**వెళ్లిన ప్రయాణికులు**

**వారిని ఢీకొట్టిన కర్ణాటక ఎక్స్‌ప్రెస్**

**రైల్లో మంటలు చెలరేగాయన్న వదంతి ఉత్తర మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లాలో ఘోర ప్రమాదానికి దారితీసింది. దీనిలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 మంది గాయపడ్డారు.**

జల్‌గావ్: రైల్లో మంటలు చెలరేగాయన్న వదంతి ఉత్తర మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లాలో ఘోర ప్రమాదానికి దారితీసింది. దీనిలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 మంది గాయపడ్డారు. ముంబయికి 400 కి.మీ. దూరంలోని మహేజి-పర్ధాడె స్టేషన్ల మధ్య బుధవారం సాయంత్రం 4.45 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లఖ్‌నవూ-ముంబయి పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు వచ్చాయని తొలుత కలకలం రేగింది. తమకు మంటలు అంటుకుంటాయనే ఆందోళనతో అలారం చెయిన్‌ను లాగి, హడావుడిగా కిందికి దిగిన ప్రయాణికులు..

మిగతా 2లో

# దావోస్‌లో ఒకే వేదికపై ముగ్గురు సిఎంలు




**దావోస్**: దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 3 రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఏఐ, రక్షణ రంగంలో పెట్టుబడులకు సంబంధించిన అంశాలు సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ లో మూడో రోజు పర్యటిస్తున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో బుధవారం వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు. అలాగే యునీలీవర్, డీపీ వరల్డ్ గ్రూపు, పెట్రోలియం నేషనల్ బెర్హాద్ (పెట్రోనాస్), గూగుల్ క్లౌడ్, పెప్సీకో, ఆస్ట్రా జెనెకా సంస్థల అధిపతులు, బిల్ గేట్స్, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రతినిధితోనూ సీఎం చంద్రబాబు చర్చలు జరపనున్నారు. తర్వాత దావోస్ సమావేశాల్లో గ్రీన్‌కోతో ఎంవోయూ కుదుర్చుకోనున్నారు. ప్రకృతి

వ్యవసాయం, హ్యూమన్ మిషన్ కొలాబ్రేషన్,

గ్రీన్ హైడ్రోజన్ ? పునరుత్పాదక విద్యుత్ వంటి అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలకు చంద్రబాబు హాజరవుతారు.

# ప్రపంచస్థాయి ప్రమాణాలతో హైదరాబాద్ అభివృద్ధి

ప్రజలు తక్కువ ఖర్చుతో.. వేగంగా ప్రయాణించాలనేది ప్రభుత్వ ఆకాంక్ష అని వివరించిన సీఎం.. అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యుత్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేసినట్లు వివరించారు. దేశంలో అత్యధిక ఈవీ వాహనాల విక్రయాలు తెలంగాణలోనే జరుగుతున్నాయన్నారు. మొబిలిటీతో పాటు.. పర్యావరణ అనుకూల వ్యవస్థలు అవసరమని, అందుకే జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దు తున్నామన్నారు. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టుకు సమీపంగా ఉండే ఏపీలోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో అనుసంధానం చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. నగరాల అభివృద్ధికి, భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ పునాది వంటిదన్నారు. తక్కువ ఖర్చు, వేగంగా చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయని సీఎం అన్నారు. కోటి 20 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ లో దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యంత వేగవంత మైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని అందరినీ ఆహ్వానిస్తున్నాం. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది మా ప్రభుత్వ ఆకాంక్ష. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం




సమకూర్చుతుంది. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణహితంగా హైదరాబాద్ ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది మా అభిమతం. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్లో ఉండాలని కోరుకుంటున్నాం. ఎలక్టిక్ వెహికిల్స్ పై మేము ప్రత్యేక దృష్టిని సారించాం.ఎలక్ట్రిక్ వాహనాలపై

రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశాం. భారత దేశంలోనే ఈవీ వాహనాలు అత్యధికంగా అమ్ముడు పోయే రాష్ట్రం తెలంగాణ అన్నారు. మొబిలిటీ ఒక్కటే అన్నింటికీ పరిష్కారం కాదు. ఇప్పుడున్న పరిస్థితులను పర్యావరణ అనుకూలంగా మార్చాల్సిన అవసరం ఉంది. అందుకే గ్రేటర్ హైదరాబాద్ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడుతున్నాం. తెలంగాణ డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌజ్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. తీరప్రాంతం లేని లోటును పూడ్చుడానికి ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుకు రోడ్డు, రైల్వే మార్గాలతో అనుసంధానం చేస్తాం. నగరాల అభివృద్ధికి, వాటి భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ భవిష్యత్తుకు పునాది. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయి. హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉంది. దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నాం. ఇప్పుడున్న దానికంటే ఇది రెండింతలు ఎక్కువ.

నేను నా బృందంతో కలిసి జ్యూరిచ్ నుంచి దావోస్ కు రైలులో ప్రయాణించాం. అదొక అందమైన అనుభూతిని కలిగించే ప్రయాణం. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నాం. ఆ రెండు రింగ్ రోడ్లను కలుపుతూ రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తాం. రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైను నిర్మించాలనే ఆలోచనలున్నాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అర్బన్ మొబిలిటీపై నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఇచ్చినందుకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ కు కృతజ్ఞతలు అని అన్నారు.

# పట్టాలపై నెత్తుటి ధార.. మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

పక్కనున్న మరో ట్రాకుపైకి చేరారు. అదే సమయంలో ఆ ట్రాకుపై గంటకు 130–140 కి.మీ వేగంతో దూసుకువస్తున్న 12627 బెంగళూరు–న్యూఢిల్లీ కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రైలు.. వారిని ఢీకొంది. దీంతో క్షణాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. రైలు ఆగుతుండగా ప్రయాణికులు రెండువైపుల నుంచి కిందికి దూకారని, వారిలో అవతలి ట్రాకువైపు దిగినవారు ప్రమాదానికి గురయ్యారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. మలుపు ఉన్న ప్రాంతం కావడంతో కర్ణాటక ఎక్స్‌ప్రెస్‌కు దృశ్యస్పష్టత కొంత తక్కువగా ఉందని, బ్రేకులు వేసేందుకు సమయం సరిపోదని రైల్వేవర్గాలు తెలిపాయి. రెండు రైళ్ల లోకోపైలట్లు అన్ని నిబంధనల్ని పాటించారని, ప్రమాదం జరగకుండా శక్తిమేరకు ప్రయత్నించారని స్పష్టంచేశాయి. చెయిన్ లాగడంతో పుష్పక్ ఎక్స్‌ప్రెస్ ఆగిందన్న విషయాన్ని తెలిపేలా ఫ్లాష్‌లైట్ కూడా వేశారని తెలిపాయి.

చక్రాలు పట్టేయడంతో..

పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైల్లోని సాధారణ తరగతి పెట్టె బ్రేకులు పట్టేయడం, లేదా ఇరుసు బిగుసుకుపోవటం (హాట్ యాక్సిల్) వల్ల చక్రాలు తిరగక నిప్పురవ్వలు ఎగసిపడి, పొగలు కూడా వచ్చినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని రైల్వే సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. దాంతో ప్రయాణికులు భయపడ్డారని చెప్పారు. మృతదేహాలను శవపరీక్షలకు పంపించి, మార్గాన్ని అందుబాటులోకి తెచ్చామని అధికారులు తెలిపారు. గాయపడినవారికి ప్రాణాపాయం లేదని మహారాష్ట్ర మంత్రి గిరీశ్ మహాజన్ చెప్పారు. మంటలు చెలరేగాయనే వదంతులు వ్యాప్తిచేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విజ్ఞప్తిచేశారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని మహారాష్ట్ర మంత్రి గులాబ్‌రావుపాటిల్ చెప్పారు.

మంటలు చెలరేగినట్లు వదంతులు రావడంతో రైలు దిగి వెళ్తున్న ప్రయాణికులు

సీఆర్ఎస్ విచారణ

రైలు ప్రమాదంపై రైల్వే భద్రత కమిషనర్ (సెంట్రల్ సర్కిల్) మనోజ్ అరోడా విచారణ జరపనున్నారు. ప్రయాణికులు, రైల్వే సిబ్బంది, ఇతర ప్రత్యక్ష సాక్షుల నుంచి వివరాలు సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. మృతుల కుటుంబాలకు మహారాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ విచారం వ్యక్తంచేశారు. క్షతగాత్రుల వైద్య ఖర్చుల్ని ప్రభుత్వమే భరిస్తుందని దావోస్ నుంచి వీడియో సందేశంలో తెలిపారు.

## అయోధ్యలో వైభవంగా తొలి వార్షికోత్సవం

అయోధ్య,: అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ తొలి వార్షికోత్సవం సందర్భంగా బుధవారం దేశం అంతటి నుంచి వేలాది మంది భక్తులు రామ్ మందిరాన్ని దర్శించుకున్నారు. అయోధ్యలో కొత్తగా నిర్మించిన ఆలయంలో రామ్ లల్లా విగ్రహానికి గతేడాది జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఆ మైలురాయి ఉత్సవం జరిగింది. గట్టి భద్రత ఏర్పాట్ల మధ్య శ్రీరాముని విగ్రహ దర్శనార్థం బుధవారం సాయంత్రం పొద్దుపోయేంత వరకు ఆలయానికి వస్తూనే ఉండగా, 'జై శ్రీరామ్' పవిత్ర నినాదం మిన్నంటిందని అధికారులు తెలియజేశారు. ఇంతకు ముందు ఈ నెల 11 నుంచి 13 వరకు శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వహించింది. ఆ సమయంలో కూడా లక్షలాది మంది భక్తులు శ్రీరాముని దర్శనార్థం అయోధ్యకు వచ్చారు. బుధవారం వేలాది మంది భక్తులు వచ్చారని అధికారులు తెలిపారు.

# మాజీ మంత్రి కాకాణిపై కేసు నమోదు..

మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదైంది. పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాకాణి గోవర్ధన్ రెడ్డిపై టీడీపీ నేత ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కావలి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. బోగోలు మండలంలో ఇటీవల టీడీపీ, వైసీపీ శ్రేణులు ఘర్షణ పడ్డాయి. ఈ గొడవలో గాయాలైన వైసీపీ వర్గీయులను పరామర్శించేం దుకు కాకాణి.. కావలి ఆస్పత్రికి వెళ్లారు. అయితే ఈ సందర్భంగా ఆయన పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఫిర్యాదు ఆధారంగా కాకాణి మీద పోలీసులు కేసు నమోదు చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కోళ్లదిన్నెకు చెందిన టీడీపీ నేత ప్రసన్న కుమార్ అనే వ్యక్తి కావలి వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కావలి వన్ టౌన్ పోలీసులు కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదుచేశారు కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో కాకాణి గోవర్ధన్ రెడ్డి



పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రసన్న కుమార్ ఫిర్యాదు చేశారు. దీంతో కావలి పోలీసులు కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. బోగోలు మండలం కోళ్లదిన్నెలో ఇటీవల టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ ఘర్షణలో రెండు పార్టీల కార్యకర్తలకూ గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని కావలి గవర్నమెంట్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అయితే ఆస్పత్రిలోనే ఇరు వర్గాల మధ్య మరోసారి దాడులు జరిగాయి. ఇక అదే సమయంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. వైసీపీ వర్గీయులను పరామర్శించేందుకు కావలి ఆస్పత్రికి వచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే పోలీసులు ఎక్కడ ఉన్నా కూడా తీసుకొచ్చి బట్టలూడదీస్తామని పరుష వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో ఆరోపించారు.

టీడీపీ నేత ఫిర్యాదు ఆధారంగా కావలి వన్ టౌన్ పోలీసులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీద కేసు నమోదుచేశారు. ఈ వ్యవహారం ఇప్పుడు నెల్లూరు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కాకాణి గోవర్ధన్ రెడ్డి విషయానికి వస్తే.. నెల్లూరు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కాకాణి తన రాజకీయ ప్రయాణం మొదలెట్టారు. 2011లో వైసీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా సర్వేపల్లి నుంచి పోటీచేసి విజయం సాధించారు కాకాణి గోవర్ధన్ రెడ్డి. 2019 ఎన్నికల్లో మరోసారి వైసీపీ తరుపున సర్వేపల్లి నుంచి పోటీచేసి వైఎస్ జగన్ మంత్రివర్గంలోనూ చోటు సంపాదించారు. అయితే 2024 ఎన్నికల్లో మరోసారి సర్వేపల్లి నుంచి పోటీచేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.. టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు.

# ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ వదంతులు నమ్మొద్దు

**హైదరాబాద్:** ఎలక్ట్రిక్ బస్సుల పేరిట ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ ప్రయత్నాలంటూ జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. ఈ ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలోని ఆర్టీసీ డిపోలు ప్రైవేట్ సంస్థల పరిధిలోకి వెళ్లిపోతున్నాయనే దుష్ప్రచారం పూర్తి అవాస్తవమని పేర్కొంది. ఎలక్టిక్ర్ బస్సుల మెయిన్‌టనెన్స్, ఛార్జింగ్ మినహా ఆపరేషన్స్ అంతా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారమే పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను ప్రజలకు సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోందని పేర్కొంది. డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా అన్ని బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని వెల్లడించింది.

కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారం హైదరాబాద్‌తో సహా వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, తదితర ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోంది. జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ రూట్లలో ఎక్కువగా ఎలక్టిక్ర్ బస్సులను సంస్థ తిప్పుతోంది. కేందప్రభుత్వ ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యానుపాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికిల్స్(ఫేమ్)–1 స్కీమ్‌లో భాగంగా 2019 మార్చిలో 40 ఎలక్టిక్ర్ ఏసీ బస్సులను గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్(జీసీసీ) పద్దతిన ప్రవేశపెట్టడం జరిగింది. పుష్పక్ పేరుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మార్గంలో ఈ బస్సులను సంస్థ నడుపుతోంది. ఆ బస్సుల మెయిన్‌టనెన్స్, ఛార్జింగ్ మినహా ఆపరేషన్స్ అంతా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతోంది.

2023 మార్చిలో కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఎలక్టిక్ర్ బస్ ప్రోగ్రాం(ఎన్ఈబీపీ) కింద 550 ఇంటర్ సిటీ ఎలక్టిక్ర్ బస్సులకు మరియు 500 సిటీ బస్సులకు సొంత టెండర్ ద్వారా ఆర్డర్ ఇవ్వడం ఇవ్వడం జరిగింది. వాటిలో 170 సిటీ, 183 జిల్లాల బస్సులు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ప్రైవేట్ సంస్థల జాప్యం వల్ల మిగతా ఎలక్టిక్ర్ బస్సులు రావడంలో ఆలస్యం జరుగుతోంది. మిగిలిన బస్సులు ఈ ఏడాది మే వరకు సంస్థకు అందజేస్తామని ప్రైవేట్ సంస్థలు పేర్కొన్నాయి. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్‌లోని ఆరు డిపోలతో పాటు వరంగల్–2, కరీంనగర్–2, నిజామాబాద్–2 డిపోల్లో ఈ ఎలక్టిక్ర్ బస్సులు నడుస్తున్నాయి. ఎలక్టిక్ర్ బస్సుల వినియోగంలో దేశవ్యాప్తంగా అవలంభిస్తోన్న ఈవీ పాలసీనే 2019 నుంచి టీజీఎస్ఆర్టీసీ అమలు చేస్తోంది. ఎలక్టిక్ర్ బస్సులను నేరుగా కొనాలంటే వ్యయంతో కూడుకున్న పని. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ మేరకు గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్(జీసీసీ) పద్దతిన అంటే బస్సు తిరిగే కిలోమీటర్ల ప్రకారం కంపెనీలకు చెల్లింపులు చేయడం జరుగుతుంది. ప్రతి డిపో పరిధిలో రూరల్, అర్బన్, తదితర భిన్నమైన రూట్లు ఉంటాయి. ఎలక్ట్రిక్ బస్సులను అన్ని రూట్లలో తిప్పడం సాధ్యపడదు. ఎలక్టిక్ర్ బస్సులు తిరిగే కిలోమీటర్ల సామర్థ్యాన్ని బట్టి రూట్లను సంస్థ గుర్తిస్తుంది. ప్రతి డిపోలోనూ ఎలక్ట్రిక్, డీజిల్ మిశ్రమం ఉంటుంది. ప్రైవేట్ అ÷–దదె బస్సుల మాదిరిగానే ఎలక్టిక్ర్ బస్సులన్నీ టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే నడుస్తాయి. ఆ బస్సుల ద్వారా వచ్చే టికెట్ ఆదాయం నేరుగా సంస్థకే వస్తోంది. ఒప్పందం ప్రకారం తిరిగిన కిలోమీటర్ల లెక్కన

కంపెనీలకు నగదును చెల్లిస్తుంది. సంస్థలో కొత్త బస్సుల కొనుగోలు జరగడం లేదనడంలో వాస్తవం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు 2500 కొత్త బస్సులను ప్రజలకు సంస్థ అందుబాటులోకి తెచ్చింది.

## అన్నదాతల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

ఇవ్వడంతోపాటు విస్తారంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామంది. వాటిని అమలు చేయడంలో దారుణంగా విఫలమైంది. రుణమాఫీ, రైతుబంధు గురించి గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. వీటిని పరిష్కరించకుండా ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తోంది. ఈ నేపథ్యంలో భారాస అధ్యయన కమిటీ ఈ నెల 24న పూర్వ ఆదిలాబాద్ జిల్లా నుంచి పని ప్రారంభిస్తుంది. నెల రోజులపాటు అన్ని జిల్లాల్లోని అన్నివర్గాల రైతులను కలిసి... అన్నదాతల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయి? రుణమాఫీ ఎంత మేరకు జరిగింది? కరెంటు సరఫరా, సాగు పరిస్థితులెలా ఉన్నాయి? మద్దతు ధరలు దొరుకుతున్నాయా? బోనస్ ఏమైంది? కొనుగోలు కేంద్రాలున్నాయా? రైతు వేదికలు పని చేస్తున్నాయా? తదితర అంశాలపై అధ్యయనం చేసి, నివేదికను రూపొందిస్తుంది. ఆ నివేదికను భారాస అధినేత కేసీఆర్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తుంది. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా త్వరలోనే నల్గొండలో రైతు ధర్నా నిర్వహిస్తాం" అని కేటీఆర్ వివరించారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి..

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బందులు కూడా తలెత్తకుండా శ్రీస్వామి అమ్మవార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం దేవస్థాన అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల నిర్వహణపై జిల్లాధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, శ్రీశైలం సబ్ డిఎఫ్ఓ మహమ్మద్ అన్వర్ ఆలీ, సబ్‌కలెక్టర్ సాధిక్ త్రివినాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సూచించారు. శాఖల వారిగా సమీక్షిస్తూ, అవసరమైన ప్రతిపాదనలను సమర్పిస్తే దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సమన్వయం చేసి సంబంధిత ఏర్పాట్లపై చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులకు చేసే ఏర్పాట్లపై 200 శాతం పకడ్బంది ప్రణాళికలు రూపొందిస్తే 100 శాతం అమలులోకి వస్తాయన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్,

రవాణా, భక్తులకు శీఘ్రదర్శనం తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా వెంటనే స్పందించి ఏర్పాట్లలో నిమగ్నం కావాలన్నారు. లక్షల మంది పాదయాత్ర భక్తులు వచ్చే మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. భీముని కొలను, కైలాస ద్వారం ప్రాంతాల్లో ప్రమాదానికి గురయ్యే బాధితులకు స్ట్రేచ్చర్లు, అంబులెన్సులను కూడా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళిక క్యూలైన్లలో స్వామిఅమ్మవార్ల దర్శనార్థమై వేచివుండే భక్తులు ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, పాలు, అల్పాహారం అందించేందుకు తగు చర్యలు తీసుకోవా లని దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సూచించారు.

# రెండో రోజు రాష్ట్రంలో విజయవంతంగా గ్రామసభలు

పాల్గొని తమ దరఖాస్తులను అధికారులకు అందచేస్తున్నారు. ఈనెల 21 నుండి 24 వరకు కొనసాగే ఈ గ్రామ సభలలో భాగంగా రెండోవ రోజు బుధవారం 3608 గ్రామ సభలు, 1055 వార్డు సభలు మొత్తం కలపి 4663 గ్రామ/వార్డు సభలు విజయవంతంగా జరిగాయి. రాష్ట్రంలోని రూరల్ ఏరియాలలో 12,914 గ్రామ సభలు, పట్టణ ప్రాంతాల్లో 3484 వార్డ్ సభలు, మొత్తం 16,398 గ్రామ, వార్డు సభలు నిర్వహించాల్సి ఉన్నది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రాష్ట్ర మంత్రులు గ్రామ సభల్లో పాల్గొన్నారు. రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలలో పాల్గొన్నారు. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించిన గ్రామ సభలలో పాల్గొన్నారు.

# భార్యను చంపి.. మృతదేహాన్నిముక్కలు చేశాడు

కుమారుడు. గురుమూర్తి ఆర్మీలో పనిచేసి పదవీ విరమణ చేసి ప్రస్తుతం డీఆర్‌డీవోలో కాంట్రాక్టు భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్నాడు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వరనగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు. ఈ నెల 16న ఇంట్లో పిల్లలు లేని సమయంలో దంపతుల మధ్య తగాదా జరిగింది. సంక్రాంతి సెలవులకు వెళ్లిన పిల్లలను తీసుకొచ్చే విషయంలో గొడవ మొదలైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే గురుమూర్తి భార్య తలపై రెండుసార్లు గట్టిగా కొట్టగా ఆమె స్పృహ తప్పి పడిపోయింది. మరణించినట్లు భావించి మృతదేహాన్ని అదృశ్యం చేయాలనుకున్నాడు. మృతదేహాన్ని కత్తితో ముక్కలుముక్కలుగా నరికి కుక్కర్‌లో వేసి ఉడికించాడు. ఎముకలను వేరుచేసి రోట్లో వేసి పొడిగా మార్చాడు. ఎముకల పొడిని, శరీరం అవశేషాలను సమీపంలోని జిల్లెలగూడ చెరువులో పడేసినట్లు నిందితుడు పోలీసుల ముందు అంగీకరించాడు. తప్పించుకోవడం కోసం ఈ నెల 18న అత్తమ్మ(భార్య తల్లి) సుబ్బమ్మకు ఫోన్ చేసి వెంకటమాధవి కనిపించడం లేదని, చిన్న గొడవై ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు చెప్పాడు. అతడి సూచనతో సుబ్బమ్మ తన కుమార్తె అదృశ్యమైనట్లు ఈనెల 18న మీర్‌పేట ఠాణాలో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. ఠాణాకు ఆమెతోపాటు గురుమూర్తి కూడా వెళ్లినట్లు తెలుస్తోంది.వెంకట మాధవి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్న క్రమంలో పోలీసులు ఇంటి ముందున్న సీసీ కెమెరాలను పరిశీలించారు. ఆమె ఇంట్లోకి వెళ్లిన దృశ్యాలు తప్ప బయటకు వచ్చినట్లు ఆధారాలు లభించలేదు. గురుమూర్తి రాకపోకలు సాగిస్తున్న దృశ్యాలు మాత్రం రికార్డయ్యాయి. ఇంట్లోనే ఏదో జరిగిందనే కోణంలో అతడ్ని అదుపులోకి తీసుకుని గట్టిగా ప్రశ్నించగా హత్య చేసినట్లు అంగీకరించినట్లు

తెలుస్తోంది. తొలుత


పొంతనలేని సమాధానాలిచ్చిన నిందితుడు పలుమార్లు ప్రశ్నించిన తర్వాత మృతదేహాన్ని ముక్కలు చేసినట్లు అంగీకరించాడు. పోలీసులు మృతదేహం ఆనవాళ్ల కోసం వెతుకున్నారు. కేవలం నిందితుడు చెప్పిన సమాచారంతోనే కాకుండా స్వీయ దర్యాప్తులో వెల్లడైన అంశాలను బేరీజు వేసుకుంటున్నారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# లో బ్యాటరీ ఫోన్‌తో క్యాబ్ బుక్ చేస్తే ఎక్కువ ఛార్జీలా?

లో బ్యాటరీ ఉన్న ఫోన్‌తో క్యాబ్ బుకు చేసేందుకు ప్రయత్నిస్తే అదనపు ఛార్జీలు పడుతున్నాయా? ఫోన్ మోడల్, బ్యాటరీ పర్సంటేజ్ బట్టి క్యాబ్ సేవల యాప్స్ ఛార్జీలు చూపిస్తున్నాయా? అసలు ఏంటి? సోషల్ మీడియాలో కొత్త డిబెట్‌కి దారితీసిన ఈ విషయం గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

దేశంలో చాలా సంస్థలు ఆన్‌లైన్ ద్వారా క్యాబ్ సేవలు అందిస్తున్నాయి. ఇప్పుడు బైక్ ట్యాక్సీలు సైతం అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటు ఇప్పుడు ఫుడ్, గ్రాసరీలు సైతం ఇంటికే తీసుకొచ్చే యాప్స్ వచ్చాయి. అయితే, ఈ ప్లాట్‌ఫామ్స్ అనుసరించే ప్రైసింగ్ విధానంపై సోషల్ మీడియాలో ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. ఫోన్ ధరను బట్టి ఛార్జీలు వసూలు చేస్తున్నారంటూ ఇటీవలే పెద్ద రచ్చ అయింది. ఆండ్రాయిడ్ ఫోన్లు అయితే ఒకలా, యాపిల్ ఫోన్లు అయితే ఒకలా ఛార్జీలు చూపిస్తున్నాయంటూ చాలా మంది సోషల్ మీడియాలో ఫోటోలతో పోస్టులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో కొత్త విషయం తెరపైకి వచ్చింది. ఫోన్ బ్యాటరీ పర్సంటేజీ ఆధారంగానూ క్యాబ్ సంస్థలు ఛార్జీలు వసూలు చేస్తున్నాయటా. ఫోన్లో ఛార్జింగ్ తక్కువగా ఉన్నప్పుడు బుక్ చేసేందుకు ప్రయత్నిస్తే ఎక్కువ ఛార్జీలు చూపిస్తున్నాయని ఓ వ్యక్తి సోషల్ మీడియా చేసిన పోస్ట్ వైరల్ అవుతుంది. దీనిపై కొత్త డిబెట్ మొదలైంది. ఇంజినీరింగ్ హబ్ అనే టెక్ ప్లేస్‌మెంట్ సంస్థను నడిపిస్తోన్న డిల్లీ వ్యక్తి రిషభ్ సింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో ఈ విషయంపై పోస్ట్ చేశారు. క్యాబ్ సర్వీసులు అందించే ఉబర్ ఫోన్ మోడల్ బట్టే కాకుండా అందులో ఉన్న బ్యాటరీ పర్సంటేజీని బట్టి సైతం ఛార్జీలు వసూలు చేస్తోందని పేర్కొన్నారు. రెండు ఆండ్రాయిడ్, రెండు



ఐఓఎస్ ఫోన్లను వినియోగించి పరిశీలించినప్పుడు అసలు విషయం బయటపడిందని పేర్కొన్నారు. ఆ నాలుగు ఫోన్లలో ఒకే అకౌంట్‌తో లాగిన్ అయి, ఒకే ప్రదేశానికి బుక్ చేసినప్పుడు ధరల్లో చాలా తేడా ఉన్నట్లు చెప్పుకొచ్చారు.

ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లను బట్టి డిస్కౌంట్లలోనూ తేడా ఉందని 13 శాతం, 50 శాతం ఉందని సింగ్ తెలిపారు. తక్కువ బ్యాటరీ పర్సంటేజీ ఉన్న ఫోన్లో ఎక్కువ రేటు చూపించిందని తెలిపారు. సాధారణంగా బ్యాటరీ తక్కువ ఉన్న సమయంలో యూజర్ ఎమర్జెన్సీని సొమ్ము చేసుకుంటోందని ఆరోపించారు. ఉబర్ ప్రైసింగ్ విధానంలో పారదర్శకత అవసరమని నొక్కి చెప్పారు. ఇతర క్యాబ్ సంస్థలు సైతం సరైన ప్రైసింగ్ విధానం అమలు చేసి యూజర్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు.

ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్ అవుతోంది. క్యాబ్ సంస్థలు ఇలాంటి ప్రైసింగ్ విధానాన్ని అమలు చేయడం సరైన పద్ధతి కాదని కొందరు నెటిజన్లు కామెంట్లు చేశారు. ఈ విషయంలో తనకూ అనుమానం ఉండేదని, ఈ పోస్టు ద్వారా అది రుజువైందంటూ ఓ వ్యక్తి రాసుకొచ్చారు. తక్కువ ధర ఉండే ఆండ్రాయిడ్ ఫోన్ వాడడం మంచిదని మరోకరు పేర్కొన్నారు. క్యాబ్ సంస్థలతో పాటుగా క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్స్ ఇలాంటి పద్ధతులే అవలంభిస్తున్నాయని రాసుకొచ్చారు.

# ఈ బ్యాంకులో కొత్త వడ్డీ రేట్లు..

**అత్యధికంగా వారికి 8.60 శాతం..**
**18 నెలల్లో రూ. 5 లక్షలపై ఎంతొస్తుంది?**



మీరు బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేస్తున్నారా.. మరి ఏ బ్యాంకుల్ని ఎంచుకుంటున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పోలిస్తే.. ప్రైవేట్ బ్యాంకుల్లో.. దీనితో పోలిస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లోనే డిపాజిట్లపై అధిక వడ్డీ రేట్లు ఉంటాయి. ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి ఎఫ్‌డీ వడ్డీ రేట్లను సవరించింది. అత్యధికంగా ఏ టెన్యూర్‌పై వస్తుంది. పెట్టుబడుల కోసం ఎన్ని ఆప్షన్లు ఉన్నప్పటికీ.. సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే రిస్క్ ఎక్కువ తీసుకోరు. వీరు రిస్క్ లేకుండా గ్యారెంటీ రిటర్న్స్ అందించే పథకాల్లో ఇన్వెస్ట్ చేసేందుకు మొగ్గుచూపుతారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటివి ఉంటాయి. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో మంచి రిటర్న్స్ ఇచ్చే స్కీమ్స్‌లో టెన్యూర్ చాలా వరకు ఎక్కువ సంవత్సరాలు ఉంటుంది. అందుకే బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వీరికి ప్రత్యామ్నాయంగా కనిపిస్తుంటాయి. అందుబాటులో బ్యాంకులు ఎక్కువగా ఉండటం కూడా వారిని ఆకర్షించేందుకు మరో కారణంగా చెప్పొచ్చు. అన్ని బ్యాంకుల్లోనూ డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఒకేలా ఉండవు. బ్యాంకుల్ని బట్టి ఇవి మారుతుంటాయి. ఉదాహరణకు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు కాస్త తక్కువగానే ఉంటాయని చెప్పొచ్చు. అయితే సేఫ్టీ ఎక్కువగా ఉంటుంది. ప్రైవేట్ బ్యాంకుల్లో కాస్త వడ్డీ రేట్లు ఊరిస్తుంటాయి. ఇక వీటికంటే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఇంకా ఎక్కువ వడ్డీ రేట్లు ఉంటాయి. వీటిల్లోనే ప్రస్తుతం వడ్డీ రేట్లు అధికంగా ఉంటాయి. ఇక్కడ పూర్తి సేఫ్టీ ఉండకపోవచ్చు. ఇక్కడ మూలధన నిల్వ ఎక్కువగా ఉండకపోవడం వల్ల సమస్యలు రావచ్చు. అందుకే ఆర్బీఐ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ కింద గరిష్ఠంగా రూ. 5 లక్షల వరకు డిపాజిట్లపై మాత్రమే గ్యారెంటీ ఉంటుంది.

ఇప్పుడు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లోని ఒక ప్రముఖ బ్యాంక్ అయిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు తాజాగా డిపాజిట్ వడ్డీ రేట్లు సవరించింది. రూ. 3 కోట్లకు లోబడిన బ్యాంక్ డిపాజిట్లపై కొత్త వడ్డీ రేట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం 2025, జనవరి 20 నుంచి వర్తిస్తుందని స్పష్టం చేసింది. వడ్డీ రేట్లు సవరించిన తర్వాత సాధారణ ప్రజలకు అత్యధికంగా 8.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 8.60 శాతం వడ్డీ వస్తుంది. సాధారణ ప్రజలకు వారం రోజుల నుంచి పది సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై కనీసం 3.75 శాతం నుంచి గరిష్ఠంగా 8.10 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు చూస్తే 4.25 శాతం నుంచి 8.60 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి. సాధారణ ప్రజల కంటే సీనియర్ సిటిజెన్లకు కనీసం 50 బేసిస్ పాయింట్ల వరకు ఉంటుంది. అత్యధికంగా 18 నెలల టెన్యూర్‌పై సాధారణ ప్రజలకు 8.10 శాతం వడ్డీ ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇదే టెన్యూర్ మీద 8.60 శాతం వడ్డీ రేట్లు ఉన్నాయి. ఇప్పుడు ఇదే కాలవ్యవధిపై రూ. 5 లక్షలు జమ చేసినట్లయితే మెచ్యూరిటీకి ఈ వడ్డీ రేట్ల ప్రకారం ఎంత వస్తుందో చూద్దాం. సాధారణ ప్రజలకు 8.10 శాతం వడ్డీ రేటు చొప్పున.. రూ. 5 లక్షలు జమ చేస్తే.. 18 నెలలకు రూ. 58,480 వడ్డీ వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు 8.60 శాతం లెక్కన 18 నెలల్లో.. రూ. 62,084 వడ్డీ వస్తుంది.

# ఒక్కరోజే ఏకంగా రూ. 6 లక్షలు జంప్.. ఇన్వెస్టర్లకు పండగే!



క్రిప్టో కరెన్సీ మార్కెట్‌లో కింగ్‌గా పేరుగాంచిన బిట్ కాయిన్ రోజురోజుకూ దూసుకెళ్తూనే ఉంది. సరికొత్త గరిష్ఠాల్ని తాకుతూ చరిత్ర సృష్టిస్తోంది. 2 నెలల కిందట అమెరికా అధ్యక్షుడిగా తిరిగి డొనాల్డ్ ట్రంప్ ఎన్నికవగా దూసుకెళ్లిన బిట్‌కాయిన్ ఇప్పుడు అధికార పగ్గాలు చేపట్టనున్న వేళ ఆల్ టైమ్ హైని నమోదు చేసింది. దీంట్లో ఇన్వెస్ట్ చేసే వారికి కాసుల పంట పండిస్తోంది.

వరల్డ్స్ బిగ్గెస్ట్ క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ చరిత్ర సృష్టిస్తూనే ఉంది. కళ్లుచెదిరేలా ధర పెరుగుకుంటూ పోతోంది. ఇప్పుడు మరోసారి జీవనకాల గరిష్ఠ స్థాయిల్ని నమోదు చేసింది. జనవరి 20న అమెరికా ప్రెసిడెంట్‌గా రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్ .. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 10.30 గంటలకు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో వైట్ హౌస్‌కు అధికారికంగా మారినట్లవుతుంది. ఈ క్రమంలోనే మొదటినుంచీ క్రిప్టో అనుకూల వైఖరి అవలంబిస్తున్న ట్రంప్ రాక నేపథ్యంలో.. ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లు చేస్తున్నారు. ధర ఊహించని రీతిలో పెరుగుతోంది. ఇంట్రాడేలో ఏకంగా 1,09,241 డాలర్లను దాటి ట్రేడయింది. ఇది భారత కరెన్సీలో చూస్తే ఇది రూ. 94 లక్షలకుపైనే ఉంటుంది.

ప్రస్తుతం వార్త రాస్తున్న సమయంలో జనవరి 20 సాయంత్రం 5 గంటలకు 1,08,235 డాలర్ల వద్ద ఉంది. భారత కరెన్సీలో చూసినట్లయితే రూ. 93.65 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక్కడ విశేషం ఏంటంటే.. ఇవాళ ఒక్కరోజులోనే బిట్‌కాయిన్ ధర 7 శాతానికిపైగా పెరిగింది. విలువ పరంగా చూస్తే రూ. 6.25 లక్షల వరకు ఒక్కరోజులోనే ఎగబాకింది. దీంతో ఇందులో పెట్టుబడులు పెట్టిన వారికి ఊహించని రీతిలో లాభాలు వచ్చాయన్నమాట. క్రిప్టో కరెన్సీ అనేది ఏ బ్యాంకుల నియంత్రణలో ఉండదు. ఇందులో తీవ్ర ఒడుదొడుకులు ఉంటాయి. రెండేళ్ల కిందట 20 వేల డాలర్ల వద్ద ఉండగా.. ఇంతలోనే లక్ష డాలర్లను దాటి ట్రేడవడం చూస్తేనే ఎంతలా పెరిగిందో చెప్పొచ్చు. ఇటీవల అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ గెల్చిన తర్వాత.. ఇది దూసుకెళ్లడం ప్రారంభించింది. ఆ సమయంలో 70 వేల డాలర్ల దిగువన ఉన్న బిట్ కాయిన్ ధర ఒక్కసారిగా 80 వేల డాలర్లు, 90 వేల డాలర్లు, లక్ష డాలర్లు ఇలా ఒక్కో మైలురాయిని దాటుకుంటూ వెళ్లింది.

క్రిప్టో కరెన్సీకి ప్రపంచానికే.. అమెరికాను రాజధానిగా చేయాలనే యోచనలో ట్రంప్ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలోనూ దీనిపై సానుకూలంగానే ఉన్న ట్రంప్ ఇప్పుడు దానికి అనుకూలంగా ఏమైనా నిర్ణయాలు, చర్యలు తీసుకోవచ్చన్న అంచనాల నేపథ్యంలోనే విలువ పెరిగేందుకు కారణం అవుతుందని భావిస్తున్నారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారం సమయంలో కూడా ట్రంప్.. క్రిప్టోకు అనుకూలంగా వ్యాఖ్యలు చేశారు. అదే జోష్‌లో ఆయన అధికార పగ్గాలు చేపట్టబోతున్న మరింత పైపైకి చేరుతోంది. దీనికి అదనంగా ట్రంప్, ఆయన సతీమణి మెలానియా ట్రంప్ వేర్వేరుగా తమ పేర్ల పేరిట మీమ్ కాయిన్స్ విడుదల చేయడం.. వీటికి ఊహించని రీతిలో డిమాండ్ పెరిగిపోవడం కూడా కారణంగా చెప్పొచ్చు.

> **భారత కరెన్సీలో చూసినట్లయితే రూ. 93.65 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక్కడ విశేషం ఏంటంటే.. ఇవాళ ఒక్కరోజులోనే బిట్‌కాయిన్ ధర 7 శాతానికిపైగా పెరిగింది. విలువ పరంగా చూస్తే రూ. 6.25 లక్షల వరకు ఒక్కరోజులోనే ఎగబా కింది. దీంతో ఇందులో పెట్టుబడులు పెట్టిన వారికి ఊహించని రీతిలో లాభాలు వచ్చాయన్నమాట. క్రిప్టో కరెన్సీ అనేది ఏ బ్యాంకుల నియంత్రణలో ఉండదు.**

# మహమ్మద్ ప్రవక్తను అవమానించాడని పాప్ సింగర్‌కు మరణ శిక్ష..



మహమ్మద్ ప్రవక్తను అవమానించాడని పాప్ సింగర్ ఆమిర్ హుస్సేన్ మగ్‌సౌద్లూకు ఇరాన్ కోర్టు మరణ శిక్ష విధించింది. గతంలో ఇదే కేసులో ఐదేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించిన ఇతడిపై.. దేశ ద్రోహానికి పాల్పడినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. అయితే తాజాగా కేసును రీఓపెన్ చేయగా.. మహమ్మద్ ప్రవక్తను అవమానించిన ఘటనలో ఇతడికి మరణ శిక్ష విధించినట్లు న్యాయస్థానం వెల్లడించింది. అలాగే ఈ తీర్పును అప్పీల్ చేసుకునే అవకాశాన్ని కూడా కల్పించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

మహమ్మద్ ప్రవక్తను అవమానించిన కేసులో పాప్ సింగర్ ఆమిర్ హుస్సేన్ మగ్‌సౌద్లూకు ఇరాన్ కోర్టు మరణ శిక్ష విధించింది. గతంలో ఇదే కేసులో 5 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించిన ఇతడి కేసును తాజాగా రీఓపెన్ చేశారు. ఈక్రమంలోనే అతడికి మరణ శిక్ష విధించారు. అయితే ఈ కేసు మాత్రమే కాకుండా ఇతడిపై దేశ ద్రోహానికి సంబంధించిన ఆరోపణలు కూడా ఉన్నాయి. అలాగే ఈ తీర్పును అప్పీల్ చేసుకునే అవకాశాన్ని కూడా న్యాయస్థానం అతడికి కల్పించింది. ఆ పూర్తి వివరాలపై ఓ లుక్కేద్దాం.

ఇరాన్‌కు చెందిన 37 ఏళ్ల ఆమిర్ హుస్సేన్ మగ్‌సౌద్లూకు.. పాప్ సింగర్‌గా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ముఖ్యంగా శరీరం అంతటా టాటూలు వేయించుకున్న ఇతడిని టట్లూగా కూడా పిలుస్తుంటారు చాలా మంది. 2016లో ఆమిర్ హుస్సేన్ అనేక సార్లు అరెస్ట్ అయ్యాడు. ఈక్రమంలోనే రెండేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుంచి విడుదల అయ్యాక అంటే 2018లో ఇతడు టర్కీకి వెళ్లాడు. అక్కడే అనేక ఆల్బమ్స్ రూపొందించాలని ప్రయత్నిం చాడు. అలాగే పెద్ద పెద్ద కచేరీలలో కూడా ప్రదర్శన ఇచ్చాడు. ఇప్పటి వరకు ఆమిర్ హుస్సేన్ 21 ఆల్బమ్‌లను విడుదల చేయగా.. 2021లో చివరి ఆల్బమ్ విడుదల అయింది. అయితే అదే ఏడాది 16 ఏళ్ల వయుసలో ఉన్న అమ్మాయిలను పెళ్లి చేసుకోవడానికి అనుమతించాలని కామెంట్లు చేస్తూ పెద్ద ఎత్తున కలకలం సృష్టించాడు ఆమిర్ హుస్సేన్. ఆ తర్వాత రెండేళ్లకు అంటే 2023లో పాస్‌పోర్ట్ గడువు ముగియడంతో.. ఇస్తాంబుల్ వెళ్లాలనుకున్న అతడిని అడ్డుకుని ఇరాన్‌కు అప్పగించారు టర్కీ పోలీసులు. అప్పటి నుంచి అతను ఇరాన్ కస్టడీలోనే ఉంటున్నాడు. ముఖ్యంగా వ్యభిచారాన్ని ప్రోత్సహించిన కేసులో ఈ పాప్ సింగర్‌కు పదేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే మరో కేసులో ఇస్లామ్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసినందుకు కూడా శిక్ష వేశారు.

తాజాగా మహమ్మద్ ప్రవక్తను అవమానించిన కేసులో ఇరాన్ కోర్టు.. ఇతడికి మరణ శిక్ష విధించింది. అయితే 2023లో ఇరాన్‌లో 900 మందికి పైగా మరణ శిక్షలు అమలు అయ్యాయి. గత తొమ్మిది సంవత్సరాలలో ఆ ఏడాదే ఎక్కువ మంది ఉరి తీయబడ్డారు. అలాగే 2023లో అమలు చేసిన ఉరి శిక్షల సంఖ్యతో పోలిస్తే ఈ రెండేళ్లలో ఆ సంఖ్య 6 శాతానికి పైగా పెరిగింది. ఇదంతా చూస్తుంటే పాప్ సింగర్ ఆమిర్ హుస్సేన్‌కు కూడా త్వరలోనే మరణ శిక్ష అమలు అయ్యే అవకాశం కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

> **2016లో ఆమిర్ హుస్సేన్ అనేక సార్లు అరెస్ట్ అయ్యాడు. ఈక్రమంలోనే రెండేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుంచి విడుదల అయ్యాక అంటే 2018లో ఇతడు టర్కీకి వెళ్లాడు. అక్కడే అనేక ఆల్బమ్స్ రూపొందించాలని ప్రయత్నిం చాడు. అలాగే పెద్ద పెద్ద కచేరీలలో కూడా ప్రదర్శన ఇచ్చాడు. ఇప్పటి వరకు ఆమిర్ హుస్సేన్ 21 ఆల్బమ్‌లను విడుదల చేయగా.. 2021లో చివరి ఆల్బమ్ విడుదల అయింది. అయితే అదే ఏడాది 16 ఏళ్ల వయుసలో ఉన్న అమ్మాయిలను పెళ్లి చేసుకోవడానికి అనుమతించాలని కామెంట్లు చేస్తూ పెద్ద ఎత్తున కలకలం సృష్టించాడు ఆమిర్ హుస్సేన్.**

# జనాలపైకి కారెక్కించి 35 మంది చావుకు కారణమైన వృద్ధుడికి ఉరిశిక్ష అమలు!

గతేడాది నవంబర్ 11వ తేదీన చైనాలోని జుహాయ్ నగరంలో ఓ క్రీడల కేంద్రంపైకి కారు దూసుకెళ్లగా మొత్తం 35 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 43 మంది తీవ్రంగా గాయ పడిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ దారుణానికి కారణం అయిన కారు డ్రైవర్.. 62 ఏళ్ల ఫ్యాన్ వికియుని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరచగా.. న్యాయస్థానం అతడికి ఉరిశిక్ష వేసింది. ఈక్రమంలోనే ఈరోజు శిక్షను అమలు చేసింది. నిందితుడిని ఉరి తీసింది.

35 మందికి మృతికి కారణమైన 62 ఏళ్ల వ్యక్తికి చైనా ఈరోజు ఉరిశిక్ష అమలు చేసింది. దక్షిణ చైనాలోని జుహాయ్ నగరంలో గతేడాది నవంబర్ 11వ తేదీ సాయంత్రం ఘోరం జరిగింది. జుహై నగరంలోని స్పోర్ట్స్ సెంటర్ బయట ఉన్న జన సముహంపైకి 62 ఏళ్ల ఫ్యాన్ వికియు అనే వ్యక్తి తన కారుతో వేగంగా దూసుకెళ్లాడు. ఈ దుర్ఘటనలో 35 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 43 మందికి తీవ్రంగా గాయపడ్డారు. అయితే నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా.. అతడు కత్తితో పొడుచుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

2014 నుంచి చైనా వ్యాప్తంగా జరిగిన అత్యంత ఘోరమైన ఘటన ఇది. ఉద్దేశ పూర్వకంగానే జన సమూహంపైకి కారును వేగంగా నడిపినట్లు అధికారుల విచారణలో వెల్లడి అయింది. ప్రమాదానికి కారణమైన 62 ఏళ్ల వికియు ఈ ఘటనకు కొన్ని రోజుల ముందే భార్యతో విడాకులు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. అయితే వృద్ధాప్యంలో భార్య దూరం కావడం, వ్యక్తిగత సమస్యలు, చికాకులతో జీవితంపై అసంతృప్తి చెందాడు. అలాగే ఆమెతో ఆస్తి పంపకాల విషయంలో కూడా తీవ్ర మనస్తాపం చెందాడు. ఈక్రమంలోనే కావాలనే తాను ఈ దారుణానికి పాల్పడినట్లు వికియు అధికారుల ముందు ఒప్పుకున్నాడు. అత్యంత క్రూరంగా, తీవ్రతతో సమాజానికి చెడు చేయాలన్న ఉద్దేశంతో చేసిన ఈ దాడి తీవ్రమైనదిగా న్యాయస్థానం పరిగణించింది. చైనాలో ఇలాంటి నేరాలు జరగడం చాలా అరుదు. పాశ్చాత్య దేశాల్లో చూసే ఇలాంటి తరహా ఘటనలు చైనాలో దాదాపుగా జరగవు. చైనా ఎన్నడూ చూడని విధంగా కారుతో పదుల మందిని తొక్కించి చంపడం, పోలీసులకు దొరికిన తర్వాత కత్తితో దాడి చేయడ లాంటి వాటిని చైనా కోర్టు తీవ్రంగా పరిగణించింది. నిందితుడిపై పక్కా ఆధారాలతో కఠిన చట్టాలపై కేవలం 2 నెలల వ్యవధిలో శిక్ష అమలు జరిగేలా చూసింది చైనా సర్కారు.

# డొనాల్డ్ ట్రంప్ క్యాండిల్ లైట్ డిన్నర్.. హాజరైన అంబానీ దంపతులు



అగ్రరాజ్యం అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ పలువురు ప్రముఖులకు వాషింగ్టన్‌లో క్యాండిల్ లైట్ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ, ఆయన సతీమణి నీతా అంబానీ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫోటో వైరల్ అవుతోంది. మరోవైపు అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలు పాల్గొననున్నారు. ఈ క్రమంలోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేష్ అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నీతా అంబానీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అయితే అంతకుముందే ముకేష్ అంబానీ, నీతా అంబానీ.. డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన ఫోటో, వీడియో వైరల్ అవుతున్నాయి. జనవరి 20వ తేదీ అంటే ఆదివారం రోజున అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేస్తారు.

ప్రమాణ స్వీకారం సందర్భంగా వాషింగ్టన్‌లో డొనాల్డ్ ట్రంప్ క్యాండిల్ లైట్ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరు కాగా.. అందులో ముకేష్, నీతా అంబానీలు కూడా ఉన్నారు. ఈ విషయాన్ని రిలయన్స్ ఫౌండేషన్ వెల్లడించింది. ఓ ప్రైవేటు విందులో ట్రంప్‌తో ముకేశ్ అంబానీ దంపతులు భేటీ అయ్యారని రిలయన్స్ ఫౌండేషన్ తెలిపింది. ప్రమాణ స్వీకారం సందర్భంగా డొనాల్డ్ ట్రంప్‌కు వారు శుభాకాంక్షలు తెలిపారని రిలయన్స్ ఫౌండేషన్ పేర్కొంది. డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో ఇరుదేశాల సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశిస్తున్నట్లు రిలయన్స్ ఫౌండేషన్ వెల్లడించింది.

డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవంలో పలువురు అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొననున్నారు. అలాగే భారత్ నుంచి కూడా పలువురు వ్యాపార దిగ్గజాలు హాజరుకానున్నట్లు తెలిసింది. టెస్లా అధినేత ఎలాన్ మస్క్, అమెజాన్ ఫౌండర్ జెఫ్ బెజోస్, మెటా చీఫ్ మార్క్ జుకర్ బర్గ్, పలువురు టెక్ దిగ్గజాలు ఈ కార్యక్రమానికి హాజరుకాను న్నారు. ఇక ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారతదేశం ప్రభుత్వ ప్రతినిధిగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ హాజరు కానున్నారు.



ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరిస్తారు. 2017 నుంచి 2021 మధ్య అమెరికా 45వ అధ్యక్షుడిగా ట్రంప్ పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ తర్వాత జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ అభ్యర్థి జో బైడెన్.. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయనే కొనసాగుతున్నారు. అయితే గతేడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ అభ్యర్థి అయిన కమలా హారిస్‌పై రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు.

> **డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవంలో పలువురు అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొననున్నారు. అలాగే భారత్ నుంచి కూడా పలువురు వ్యాపార దిగ్గజాలు హాజరు కానున్న ట్లు తెలిసింది. టెస్లా అధినేత ఎలాన్ మస్క్, అమెజాన్ ఫౌండర్ జెఫ్ బెజోస్, మెటా చీఫ్ మార్క్ జుకర్ బర్గ్, పలువురు టెక్ దిగ్గజాలు ఈ కార్యక్రమా నికి హాజరుకాను న్నారు. ఇక ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారతదేశం ప్రభుత్వ ప్రతినిధిగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ హాజరు కానున్నారు.**

వేగుచుక్క

# రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు "నలంద" విద్యార్థులు.






**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, జనవరి 22:**

పట్టణ పరిధిలోని నలంద ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు డివిజన్ స్థాయిలో అబకాస్ పరీక్షలో ర్యాంక్స్ సాధించి, రాష్ట్ర స్థాయి పరరీక్షలకు ఎంపిక అయ్యారు. బుధవారం విశ్వం ఎడ్యుకేషన్, శ్రీహరి ఆధ్వర్యంలో ఆర్మూర్ లో జోనల్ స్థాయి పోటీలలో సుమారు 30 పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అబాకస్ పరీక్షల్లో నలంద పాఠశాల నుంచి మహోన్నత్, ధనుశ్రీ, అక్షర, ఆయుష్, ఋషిక శ్రీ, సాకేత్, శ్రద్ధ పాల్గొన్నారు .ఇందులో నుంచి మహోన్నత్ రాష్ట్రస్థాయి అబాకస్ పరీక్షకి ఎంపిక కావడం జరిగింది. ఫిబ్రవరి 2న హైదరాబాద్, కూకట్పల్లిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీ పరీక్షల్లో ఈ విద్యార్థి నలంద పాఠశాల తరఫున పాల్గొంటారని పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ సాగర్ తెలిపారు. కరస్పాండెంట్ ప్రసాద్ విద్యార్థి మహోన్నత్ ను అభినందించారు. అలాగే గైడ్ చేసిన ఉపాధ్యాయులు రాజశ్రీ, నిఖిత లను కూడా అభినందనలు తెలిపారు.

# స్నేహ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 22:**



స్నేహ సొసైటీ క్యాలెండర్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు బుధవారం ఆవిష్కరించారు. అలాగే జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి కుంచాల సునీత చేతులమీదుగా క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్‌బీ, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి తదితరులున్నారు.

# కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటాం.

**- ఎంపీ అర్వింద్ ధర్మపురి. అర్వింద్ ధర్మపురి కార్పస్ ఫండ్ ద్వారా బూత్ స్థాయి కార్యకర్తలకు 13.65 లక్షల చెక్కుల పంపిణీ.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 22**




భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. బుధవారం నిజామాబాద్ లోని ఆయన కార్యాలయంలో అర్వింద్ ధర్మపురి బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్ పరిధిలోని 33 మంది బూత్ స్థాయి కార్యకర్తలకు 13.65 లక్షల చెక్కులను అసెంబ్లీ కన్వీనర్లు, మండలాల అధ్యక్షుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ చనిపోయిన, వివాహమైన, నూతన గృహప్రవేశం, హాస్పిటల్ బిల్లులు తదితర
కేసులకు తన ఫౌండేషన్ ద్వారా కార్యకర్తలకు తగిన సహాయం చేస్తానన్నారు. కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు ఎంపీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్లు, మండలాల అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలి.

**- స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె. సాల్మన్.**









**వేగుచుక్క న్యూస్, సిరికొండ, జనవరి 22:**

స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు విభిన్న విషయాల పట్ల అవగాహనను పెంపొందించుకుని, నైపుణ్యాలను పెంచుకోవాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె. సాల్మన్ సూచించారు. సత్యశోధక్ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు డైమండ్ జూబ్లీ ప్రత్యేక జాతీయ జాంబోరి కొరకు క్యాంప్ క్రాఫ్ట్ పైన ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. విద్యార్థులు వివిధ రకాల క్యాంప్ క్రాఫ్ట్ కు సంబంధించిన తయారుచేసిన వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె. సాల్మన్ విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను పరిశీలించారు. %జు% సందర్భంగా సాల్మన్ మాట్లాడుతూ, స్కౌట్స్ అండ్ గైడ్స్ లో శిక్షణ విద్యార్థుల్లో పాఠశాల స్థాయి నుండియే క్రమశిక్షణ నడవడిక సేవా తత్పరత గుణాల్ని పెంపొదింపజేస్తుందన్నా రు. లార్డ్ బడెన్ పావెల్ ఇంగ్లాండ్ లో 1907లో ప్రారంభించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ 1909 లో మన దేశానికి వచ్చిందన్నారు. అంచెలంచెలుగా కార్య రూపం దాల్చి పరిణతి చెంది, ద భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ గా 1950 మారిందని, 75 వసంతాల సంబరాలు పురస్కరించుకొని తమిళ నాడులోని తిరుచ్చి లో జరిగే వజ్రోత్సవ వేడుకలకు సత్యశోధక్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంపిక కావడం హర్ష నీయమన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు స్వతహాగా చేసిన ఫ్లాగ్ పోల్, బెడ్ రాక్, డబల్ కార్ట్, ఊయల, టవల్ స్టాండ్, ప్లేట్ స్టాండ్, గ్లాస్ స్టాండ్, చెప్పుల స్టాండ్, ట్రైపాడ్, క్లాత్ వైర్ మొదలగునవి వారి అంతర్గత ప్రజ్ఞ పాటవాలకు అద్దం పట్టిందని కొనియాడారు. విద్యార్థులకు వ్యక్తిగా మాత్రమే కాకుండా సమూహంగా ఉంటే సాధించే అవకాశాలను విజయాలను సొంతం చేసుకోవడం స్కౌట్స్ అండ్ గైడ్స్ నేర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య, గైడ్ టీచర్ వనిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రంపరితనంతో... లాభమెంత..నష్టమెంత?




ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కొందరికి నచ్చకపోవచ్చు... కానీ అమెరికన్లకు మాత్రం నచ్చి తీరుతుంది. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం బాగా ప్రాచుర్యం పొందింది. ఏ పాలకుడైనా తమ దేశ ప్రయోజనా లను మాత్రమే చూస్తారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటారు. ట్రంప్ కూడా ఇప్పుడు అదేవిధమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. కాకపోతే అమెరికాపై చాలామింది ఆధారపడి బతుకుతున్నందున వారికి ఇవి నచ్చకపోవచ్చు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పిల్లలను కని, వారిని అమెరికా పౌరులు చేస్తామంటే ఎవ్వరికైనా మండుతుంది. ట్రంప్‌కు అక్కడే మండింది. అందుకే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేశారు. ఉద్యోగాలు కూడా స్థానికులకే ఇవ్వాలన్నది ఆయన మొదటినుంచి పట్టుబడుతున్న వ్యవహారమే. హెచ్-1 వీసాల విషయంలోనూ ముఖ్యంగా భారతీయుల్లో ఆందోళన నెలకొంది. మాకు దక్కాల్సిన ఉద్యోగాలను ఎగరేసుకుని పోతున్నారని అమెరికన్లు ఎప్పటి నుంచే గగ్గోలు పెడుతున్నారు. ఇవన్నీ కూడా ట్రంపం ఎన్నికల ప్రచారంలో బాగా ప్రాచుర్యం పొందినవే. అమెరికాకు అనుగుణంగా ట్రంప నిర్ణయాలు తీసుకుంటున్నారు. వీటిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇవి మనకు అనుకూలంగా లేవు కనక మనం బధపడుతున్నారు. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం మేరకు నిర్ణయాలు ఉంటాయని తెలియచేస్తున్నారు. అలా అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసీ చేయగానే ట్రంప్ తను గతంలో ప్రకటించిన మేరకు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. అందులో ఒకటి- పారిస్ ఒప్పందం నుంచి మళ్లీ బయటకు రావడం. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడతానంటూ తొలిరోజు ప్రసంగంలో దేశ ప్రజలకు హామీ ఇచ్చిన ట్రంప్.. భూతాపానికి ముకుతాడు వేసేందుకు 190కి పైగా దేశాలు ఒక్కతాటిపైకి వచ్చి కుదుర్చుకున్న ఒడంబడికనుంచి వైదొలగడంమిగతా ప్రపంచ దేశాలకు నచ్చలేదు. అందుకే అమెరికాకు తొలిసారి అధ్యక్షుడయ్యాక ట్రంప్ ఈ ఒప్పందంనుంచి వైదొలగడంతో ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వెలిబుచ్చాయి. దూకుడుతనానికీ, దుందుడుకు స్వభావానికి డొనాల్డ్ ట్రంప్ పెట్టింది పేరు. అలా ఉండటమే తనకు రెండోసారి అధ్యక్ష పదవిని కట్టబెట్టిందని ఆయన ప్రగాఢంగా విశ్వసిస్తారు. కీలకమైన పారిస్ ఒప్పందం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకున్న బైడెన్, తాను అధికారంలోకి వచ్చాక 2021లో మళ్లీ ఒప్పందంలో అమెరికాను చేర్చారు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లు అని నిర్ద్వంద్వంగా, నిస్సంకోచంగా వాదించే ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కాగానే ఈ ఒప్పందాన్ని కాలరాచేందుకు ఉద్యుక్తుడయ్యారు. అంతేకాదు, కొవిడ్ వ్యాప్తి సమయంలో బాధ్యతారహితంగా ప్రవర్తించిందనే ఆగ్రహంతో ప్రపంచ ఆరోగ్య సంస్థనుంచి కూడా వైదొలగుతూ ఆయన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనివల్ల అమెరికాకు వచ్చే లాభం ఎంతన్నది ఆయన చేస్తున్న వాదనగా ఉంది.కృత్రిమ మేధ విస్తరిస్తే మనవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, బైడెన్ ప్రభుత్వం దీని విస్తరణపై విధించిన ఆంక్షలను తాజాగా ట్రంప్ తొలగించారు. కీలకమైన అంశాలపై లోతైన అధ్యయనం, విస్తృతమైన చర్చలు.. ఏవీ లేకుండా వచ్చీరాగానే కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేయడం ఆయన తొందరపాటుకు నిదర్శనమనే చెప్పాలి. పదవిలోకి రాకముందే హమాస్- ఇజ్రాయెల్ యుద్ధానికి ముగింపు పలికారనే ఘనతను ట్రంప్ దక్కించుకున్నారు. ఆయన హెచ్చరికలవల్లే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ దిగి వచ్చారని విశ్వసించేవారు ఎంతోమంది ఉన్నారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ట్రంప్ చరమాంకం పలుకుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు యుద్ధ విరమణకు కృషి చేస్తూ, మరోవైపు గ్రీన్‌లాండ్‌నూ, పనామా కాలువనూ స్వాధీనం చేసుకుంటామంటూ తొలిరోజే
రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన ట్రంప్ మనస్తత్వాన్ని ఎలా అర్థం చేసుకోవాలి అనేది ఇక్కడ ప్రశ్న. తొలిసారి మాదిరిగానే ఈసారి కూడా ట్రంప్ ప్రసంగం దూకుడుగా, తన మద్దతుదారులు, దేశప్రజలలో ఉత్సాహం నింపేదిగా సాగింది. 'అమెరికాకు స్వర్ణయుగం మొదలైంది. మునుపెన్నడూ లేనంత దృఢమైన, పటిష్ఠమైన, అసాధారణమైన దేశంగా అమెరికాను తీర్చిదిద్దుతా'నంటూ ఆయన అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మొదటిసారికంటే ఈ తడవ మరింత శక్తిమంతమైన నేతగా ట్రంప్ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రతినిధుల సభలోనూ, సెనేట్‌లోనూ మెజారిటీ బలం రిపబ్లికన్ పార్టీదే కావడం ఇందుకు కారణం. భారత్,అమెరికా ద్వైపాక్షిక సంబంధాల విషయానికొస్తే మోడీ- జో బైడెన్ హయాంలో ఇరుదేశాల మధ్య బంధం మున్నెన్నడూ లేనంతగా బలోపేతమైందనేది జగద్విదితం. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడన్న నానుడిని నిజం చేస్తూ ఇరు దేశాలకూ పక్కలో బల్లెంలా మారిన చైనా.. ఈ రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు బలపడటానికి కారణమైంది. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందని అంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్, భారత్ ఉత్పత్తులపైనా అదే విధంగా సుంకాలు విధించే అవకాశం ఉండవచ్చు. అంతమాత్రానికే, ఇరు దేశాల మధ్య సంబంధాలు బలహీన పడతాయని భావించరాదు. ట్రంప్ విదేశాంగ విధానంలో కొంత గందరగోళం ఉంటుందన్నది విస్పష్టం. అమెరికాకు ప్రత్యామ్నాయ ఆర్థిక శక్తిగా ఎదిగుతున్న చైనా మెడలు వంచడం అనుకున్నంత సులభమేమీ కాదు. ఏదేమైనా ఎవరి విధానాలు వారివి. వారికి అనుగుణంగానే ఇతర దేశాలు నడుచుకోవాలి.

# అర్హులందరికీ లబ్ది చేకూర్చేందుకే ప్రజా పాలన గ్రామ సభలు.

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి.**



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జనవరి 22**

సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఆర్మూర్ మండలం గోవింద్ పెట్, మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామాలలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆయా పథకాల కింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారి నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామ సభల్లో చదివి వినిపించిన పేర్లు ముసాయిదా జాబితా మాత్రమేనని, ఇందులో అనర్హులు ఉంటే వారి పేర్లను లబ్ధిదారుల జాబితా నుండి తొలగించడం జరుగుతుందన్నారు. అదే సమయంలో ఇంకనూ ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల గ్రామ సభలలో ఎవరైనా దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారు ఈ నెల 24వ తేదీ అనంతరం మండల పరిషత్ కార్యాలయాలలో గల ప్రజా పాలన సేవ కేంద్రాలలో కూడా దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. ఇప్పటి వరకు వివిధ మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రూపొందించిన ముసాయిదా జాబితాను ప్రజల పరిశీలన కోసం గ్రామ పంచాయతీ బోర్డులపై అతికించడం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాలో అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే, అధికారులకు లిఖితపూర్వకంగా లేదా ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని, నేరుగా కూడా సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాలలో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యావంతులు, యువకులు ,గ్రామ పెద్దలు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు.

### సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి

కాగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని సుంకేట్
గ్రామసభలో స్థానిక ఎస్.ఐ ప్రజలను అప్రమత్తం చేశారు. సంక్షేమ పథకాలు
వర్తింప చేస్తామని ఎవరైనా కొత్త ఫోన్ నెంబర్ల నుండి కాల్ చేస్తే, అలాంటి వారిని నమ్మకూడదని, సంబంధిత అధికారులను సంప్రదించి నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్లో బ్యాంక్ ఖాతా నెంబర్లు, ఓటీపీ నెంబర్లు, ఆధార్ కార్డు నెంబర్లు తెలుపవద్దని జాగ్రత్తలు సూచించారు. గ్రామ సభలలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు, మోర్తాడ్ ఎంపీడీఓ బ్రహ్మానందం, తహశీల్దార్ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి లక్పతి తదితరులు పాల్గొన్నారు.